# ఫర్జానా బేగం మృతికి ఎమ్మెల్యే బాలు నాయక్ సంతాపం.



**దేవరకొండ జూన్ 16( మహాప్రభ)**
చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మదర్ హుస్సేన్ సతీమణి శ్రీమతి ఫర్జానా బేగం అనారోగ్య కారణాలతో నిన్న మరణించిన విషయం తెలుసుకున్న దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఫర్జానా బేగం చిత్రపటానికి నివాళులర్పించి, ఆమె మృతిపట్ల ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ గోవర్ధన్, మాస భాస్కర్, రామిని నగేష్, మద్దెల కృష్ణ, ఉప సర్పంచ్ కలీల్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రహీమ్, రాజేష్, మల్లేష్, కృష్ణ, నయీమ్, వార్డ్ సభ్యులు శంకర్, బుజ్జు, పాలకూర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధారి మండలంలో నూతన కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు



**గాంధారి,జూన్ 16 (మహా ప్రభ)**
కామారెడ్డి జిల్లా గాంధారి మండల పరిధిలోని చద్మాల్ తండా, రామలక్ష్మణ్ పల్లి, వంద్రికల్ గ్రామాల్లో మంగళవారం నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షుడు సింగసాని శ్రీనివాస్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు శంకర్ నాయక్, మాజీ ఎంపీపీ దశరథ నాయక్, మండల నాయకులు భాస్కర్ రావు, చాకలి రాజు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వార్డులకు మున్సిపాలిటీ స్పందన

**రామాయంపేట జూన్ 16 మహాప్రభ**
రామాయంపేట వార్డు సభ కార్యక్రమంలో 8 వార్డుకు చెందిన ఫిర్యాదుల మేరకు క్షేత్రస్థాయిలో సమస్యలను ఈరోజు పర్యటించి వార్డు లో ఉన్న సమస్యలపై స్పందించి డ్రైనేజీ క్లీనింగ్ మరియు స్ట్రీట్ లైట్ సమస్యలకు తగిన చర్యలు చేపట్టడం జరిగింది. అలాగే వర్షాకాలం ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా, మోరీలలో చెత్త వేయకూడదని ,సీజన్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది, వార్డులో కొన్ని శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లను గుర్తించడం జరిగిందని అలాగే ఇంటి యజమానికి నోటీసులు అందజేస్తామని వర్షాకాల ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఏటువంటి సమస్య ఎదురైన వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆఫీసర్లకు, శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాల సిబ్బందికి ఆదేశించడం జరిగింది

# గాయత్రీపురంలో వైభవంగా శ్రీ వరసిద్ధి వినాయక ఆలయ నూతన భవన ప్రారంభోత్సవం





**కొత్తపేట 16 జూన్ (మహాప్రభ)**
డివిజన్ పరిధిలోని గాయత్రి పురం కాలనీలో ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన నూతన భవనం మరియు ప్రధాన ద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని నూతన భవనం మరియు ప్రధాన ద్వారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ, దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా సమాజానికి సంస్కృతి, సాంప్రదాయాలు, విలువలను అందించే పవిత్ర స్థలాలని పేర్కొన్నారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని దేవాలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న దేవాలయ కమిటీ సభ్యులు, దాతలను ఆయన అభినందించారు. గాయత్రి పురం కాలనీ ప్రజలు ఐకమత్యంతో దేవాలయ అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మెడికల్ క్యాంపులో కూడా పవన్ కుమార్ పాల్గొన్నారు. భగవంతుని ఆశీస్సులతో కాలనీలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బీజేపీ అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్, వెంకట్ రెడ్డి , దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, భక్తులు, మహిళలు, యువకులు, బీజేపీ నాయకులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవరకొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ బూత్ స్థాయి ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమం



**దేవరకొండ జూన్ 17( మహాప్రభ)**
సాయి శివ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ మంత్రి జగదీష్ రెడ్డి హాజరు అయ్యారు.పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, జగదీష్ రెడ్డి, మాజీ మంత్రి, మావత్ రవీంద్ర కుమార్,మాజీ శాసన సభ్యులు కామెంట్స్ చేశారు. బీహార్ ఎన్నికల కమిషన్ తీరుపై అనుమానం ఉంది. తేజస్వి యాదవ్ గెలుస్తాడని సర్వే లు చెప్పిన బిజెపి ఎలా గెలిచింది అని ప్రశ్నించారు. దేవరకొండలో బీఆర్ఎస్‌కు ప్రజా మద్దతు ఉంది కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని పార్టీ శ్రేణులు కోరుకుంటున్నారు ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే దేవరకొండలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది అని తెలిపారు. లక్ష మంది చంద్రబాబులు, లక్ష మంది మోదీలు కలిస్తే వచ్చే హైబ్రిడ్ ముఖ్యమంత్రి రేవంత్ అందరికి తెలిపారు. ప్రీ-మ్యాపింగ్ ప్రక్రియను అధికారుల గదుల్లో కూర్చొని నిర్వహించారు అధికారులే వినట్లేదని తన స్వభావాన్ని బయటపెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు. హిట్లర్‌ను ఆదర్శంగా చెప్పుకునే మూర్ఖుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు. రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి ఇద్దరూ డ్రామా ఆడుతూ తిట్టుకుంటున్నారు అని తెలిపారు. డ్రామాలో భాగంగానే మీనాక్షి నటరాజన్‌ను రాజ్యసభకు రాకుండా చేశారు నీ వివరించారు. కేసీఆర్ ఇచ్చిన కరెంట్‌ను కూడా సక్రమంగా ఇవ్వలేకపోతున్నారు అని తెలిపారు.

# కాళ్ళకల్ గ్రామంలో వ్యక్తి మృతి కేసులో నిందితుడు అరెస్ట్



**మనోహరాబాద్, జూన్ 16.(మహాప్రభ)**
మండలం లోని కాళ్లకల్ గ్రామానికి చెందిన గంగిడి నరసింహారెడ్డి 50 మృతి చెందిన కేసులో నిందితుడు పూర్ణ స్వామి 33, తండ్రి శంకరయ్య, నివాసం కాళ్లకల్ ను బుధవారం నాడు అదుపులోకి తీసుకున్న తూప్రాన్ సీఐ. ఇందులో భాగంగా కేసు విచారణ నిర్వహించగా, ఈ సంవత్సరం ఫిబ్రవరి 17 రాత్రి సుమారు 10 గంటల ప్రాంతంలో కాళ్ళకాల్ గ్రామంలోని రవి గౌడ్ కల్లు దుకాణం వద్ద నరసింహారెడ్డి తన మామ వరగంటి రాములు ను తిడుతున్న విషయమై వాగ్వాదం జరిగినట్లు నిందితుడు తెలిపాడు. ఈ క్రమంలో నరసింహారెడ్డి ని రెండు చేతులతో బలంగా వెనక్కి నెట్టగా, ఆయన కిందపడిపోయి తలకు తీవ్ర గాయం అయినట్లు నిందితుడు ఒప్పు కున్నాడు. గాయపడిన నరసింహారెడ్డి కి పలు ఆసుపత్రుల్లో చికిత్స అందించినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడక, ఈనెల 15న ఉదయకాల సమయంలో తన నివాసంలో మృతి చెందాడు. కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడిని అదుపులోకి తీసుకొని, అనంతరం కోర్టులో హాజరుపర్చినట్లు తూప్రాన్ సిఐ. వెంకట్ రాజా గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న చిన్న విషయాలకు గొడవలు పెట్టుకొని జైలు పాలు అయ్యి జీవితాన్ని నరక ప్రాయం చేసుకోవద్దని సూచించారు.

# నార్సింగి గ్రామానికి రూ.10 లక్షలు

- సీసీ రోడ్డు కోసం నిధులు మంజూరు

- ఎంపీ రఘునందన్ రావును కలిసిన గ్రామ ప్రముఖులు



**పాపన్నపేట, జూన్ 16 ( మహా ప్రభ )**
మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావును మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నార్సింగి గ్రామ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం అత్యవసరమని ప్రతినిధులు కోరగా, ఎంపీ రఘునందన్ రావు సానుకూలంగా స్పందిస్తూ రూ.10 లక్షల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చినట్లు గ్రామ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నార్సింగి గ్రామ ప్రజల తరపున ఎంపీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి ఇదే విధంగా అండగా నిలవాలని కోరగా, అందుకు ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి గ్రామ సర్పంచ్ దారబోయిన మల్లేశం, ఉప సర్పంచ్ శ్రీరామ్ నరేష్ కుమార్, మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, వార్డ్ సభ్యులు గుమ్మడి నారాయణ, నవీన్, శ్రీరాం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం చెప్పుల వరుస రైతుల కష్టాలు తీరేనా



**గాంధారి, జూన్16 (మహాప్రభ)**
కామారెడ్డి జిల్లా గాంధారి మండలం నేరల్ తండాలోని సొసైటీ వద్ద యూరియా బస్తాల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. యూరియా పంపిణీ కోసం రైతులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో సొసైటీ వద్ద రద్దీ నెలకొంది. క్యూలో తమ స్థానాన్ని కాపాడుకునేందుకు రైతులు చెప్పులను వరుసగా పెట్టి లైన్ ఏర్పాటు చేశారు. యూరియా సరిపడా అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# క్యాన్సర్ తో బాలుడి పోరాటం

-స్నేహ హస్తం కోసం ఎదురుచూపు







**పాపన్నపేట, జూన్ 16 ( మహా ప్రభ )**
చిన్న పిల్లలకు జ్వరం వస్తేనే తల్లితండ్రులు బయపడుతారు లేదా జ్వరం తగ్గేందుకు వైద్యుడికి చూపిస్తారు. అదే మహమ్మారి వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటే అ కుటుంబ బాధ వర్ణణాతీతం. మెదక్ జిల్లాలో అరేండ్ల బాలుడు బ్లడ్ క్యాన్సర్ వ్యాధి బారిన పడడంతో అ కుటుంబానికి దిక్కు తోచని పరిస్థితి నెలకొంది. పాపన్నపేటకు చెందిన మంగళి సాయిబాబ - శోభ దంపతుల 6 ఏండ్ల కుమారుడు యువన్ను 2024 నుండి మహమ్మారి కాన్సర్ తో బాధపడుతున్నాడు. క్యాన్సర్ వ్యాధి వైద్యానికి గ్రామం నుండి హైదరాబాద్ కు వెళ్ళాలి. అ కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్థిక,వైద్యానికి తోచినంత తగు సాయం చేసే దాతలు చరవాణి నెంబర్ 8096106545 కు ఫోన్ పే లేదా సంప్రదించాలని తల్లితండ్రులు వేడుకుంటున్నారు .

# కమల నగర్ పార్కుకు ఆర్చ్ నేమ్ బోర్డు ఏర్పాటు చేయాలి

డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం

అందజేసిన బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి.



**గడ్డి అన్నారం 16 జూన్ (మహాప్రభ)**
ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి సరూర్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైతన్యపురి మెట్రో స్టేషన్ సమీపంలోని కమల నగర్ పార్కు ప్రవేశ ద్వారం వద్ద ఆర్చ్ మరియు నేమ్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఇటీవల జీహెచ్ఎంసీ నిధులతో అర్బన్ బయోడైవర్సిటీ డివిజన్ యూబీడీ ఆధ్వర్యంలో పార్కు సుందరీకరణ పనులు పూర్తయినప్పటికీ, పార్కుకు గుర్తింపుగా నిలిచే ఆర్చ్ లేదా నేమ్ బోర్డు లేకపోవడం వల్ల సందర్శకులు, స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కమలనగర్ కాలనీ వాసుల తరపున కమలనగర్ పార్క్ పేరుతో అందమైన ప్రవేశ ఆర్చ్‌తో పాటు నేమ్ బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పార్కు అభివృద్ధికి సంబంధించిన ఈ విజ్ఞప్తిని అధికారులు పరిష్కరిస్తారని కమలనగర్ వాసులు ఆశాభావం వ్యక్తం చేశారు.

